# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 77
పేజీలు : 08 | వెల: రూ.5/-
సోమవారం
డిసెంబర్ 09, 2024
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



8లో..

## డ్రైనేజీ, రోడ్డు పనులు పూర్తి చేయండి

కమిషనర్ కు 26వ డివిజన్ ప్రజల విజ్ఞప్తి




# బీసీల సమర శంఖారావం

తమిళనాడు తరహాలో దేశ వ్యాప్తంగా దామాషా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలన్న డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది. 77ఏళ్ల స్వతంత్ర భారతంలో బీసీలు అన్ని రంగాల్లో తీవ్ర అన్యాయానికి గురయ్యారన్న భావన అందరిలో నెలకొంది. జనాభాలో సగానికిపైగా బీసీలే ఉన్నప్పటికీ విద్యా, ఉద్యోగాల్లో మాత్రం వెనుకబడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. మన హక్కులు, అభివృద్ధి, సంక్షేమంపై మాట్లాడడానికి చట్టసభల్లో సరైన రాజకీయ ప్రాతినిధ్యం లేనందునే బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడుతున్నారన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా బీసీలంతా ఏకం కావాలన్న అభిప్రాయానికి వచ్చారు. అందులో భాగంగానే దేశవ్యాప్తంగా ఉన్న బీసీలను ఏకతాటిపైకి తెచ్చేందుకు బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు నడుం బిగించారు. దేశ రాజధాని ఢిల్లీలోని కానిస్టిట్యూషనల్ క్లబ్ లో ఈ నెల 11న ఓబీసీల జాతీయ సదస్సు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. దేశ వ్యాప్తంగా జరుగనున్న జనగణనలోనే సమగ్ర కులగణన నిర్వహించాలన్న అభిప్రాయాన్ని చిరంజీవులు బలంగా వినిపిస్తున్నారు. అందుకే ఈ నెల 12వ తేదీన ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు జంతర్ మంతర్ లో సత్యాగ్రహ దీక్ష చేపట్టేందుకు సిద్ధమయ్యారు.

- వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి

- 11,12 తేదీల్లో ఢిల్లీలో జాతీయ సదస్సు, ధర్నా
- అన్యాయాలపై గళమెత్తుతున్న బీసీలు
- జనాభాలో సగం ఉన్నా విద్యా, ఉద్యోగాల్లో వెనుకబాటే
- అందరినీ ఒక్కటి చేస్తున్న ఫోరం చైర్మన్ చిరంజీవులు
- కులగణన, సామాజిక న్యాయ సమస్యలపై అలుపెరుగని పోరాటం


వివరాలు2లో..


2లో..

## కోటగుళ్లు, గణపసముద్రం అభివృద్ధికి.. పస్కి స్కీం నిధులు


8లో..

## అవినీతిని అంతం చేస్తాం..

- ఎన్సీసీ క్యాడెట్ల ప్రతిజ్ఞ
- పాఠశాలల్లో అవినీతి నిరోధక దినోత్సవ వేడుకలు


8లో..

## విగ్రహ పునః ప్రతిష్టాపనకు రండి

మంత్రి సురేఖను ఆహ్వానించిన దేవాదాయ శాఖ





అశ్రునివాళి

నాకు ప్రాణమిచ్చిన దేవత
గోరుముద్దలు పెట్టి, మంచి మాటలు చెప్పి
నాన్నకు సాయం చేయాలనే సంస్కారాన్ని బోధించి
బతుకు బాటలు చూపి
నా ప్రతీ ప్రయత్నంలో నేనున్నాను కొడుకా..
అంటూ ధైర్యంగా నిలిచిన నా మాతృ మూర్తి
నేను ఏ జన్మలో చేసుకున్న అదృష్టమో
ఈ జన్మకు నన్ను నవ మాసాలు మోసి
ఇంత వాడిని కావడానికి తన
జీవితాన్ని దార పోసిన నా తల్లి నన్ను వదిలెళ్లింది
శోక సంద్రంలో ముంచింది..

కుమారులు-కోడండ్లు: సలేంద్ర వెంకటేశ్వర్లు-ధనలక్ష్మి
సలేంద్ర రవీందర్-అంబిక
కూతుర్లు-అల్లుండ్లు: వీణవంక నాగలక్ష్మి-రమేష్
మియాపురం పరమేశ్వరి-కీ॥శే॥ జనార్ధన్
మరియు మనుమలు, మనుమరాండ్లు

గ్రా॥ చిన్నకోడెపాక, మం॥ కొత్తపల్లి (గోరి), జి॥ జయశంకర్ భూపాలపల్లి

# బీసీల.. సమర శంఖారావం



- 11,12 తేదీల్లో ఢిల్లీలో జాతీయ సదస్సు, ధర్నా
- అన్యాయాలపై గళమెత్తుతున్న బీసీలు
- జనాభాలో సగం ఉన్నా విద్యా, ఉద్యోగాల్లో వెనుకబాటే
- అందరినీ ఒక్కటి చేస్తున్న ఫోరం చైర్మన్ చిరంజీవులు
- కులగణన, సామాజిక న్యాయ సమస్యలపై అలుపెరుగని పోరాటం

**వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి :** బ్రిటిష్ వారు మన దేశంలో 1881 నుంచి 1931 వరకు అన్ని కులాలు, మతాల ప్రాతిపధికన ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన నిర్వహించారు. కాని స్వతంత్ర భారతంలో మాత్రం గత 77 ఏళ్లుగా కులగణన చేపట్టకపోవడంపై బీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పెద్దల నిర్లక్ష్యంతోనే ఓబీసీల జీవన ప్రమాణాలు నానాటికి దిగజారుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. వీరిలో చైతన్యం తీసుకురావడంతోపాటు వారిని ఏకతాటిపై నడపడానికి బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్, మాజీ ఐఏఎస్ టి.చిరంజీవులు శ్రీకారం చుట్టారు. అయితే కులగణన చేపట్టాలంటూ తొలిసారిగా 2011లో భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ లో గళమెత్తింది. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ పై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారు. తర్వాత అధికారంలోకి వచ్చిన బీజేపీ 31 ఆగస్టు 2018 న ఆనాటి కేంద్ర హోం మంత్రి రాజ్ నాథ్ సింగ్ లోక్ సభ సాక్షిగా 2021లో సెన్సెస్ లో చేస్తామంటూ ప్రకటించారు. అయితే తర్వాత ఏమైందో కాని కులగణన చేయబోమంటూ 2022లో సుప్రీంకోర్టులో అఫిడవిట్ వేశారు. ఇప్పటికీ కులగణనకు వ్యతిరేకమంటూ బీజేపీ ప్రకటిస్తోంది. అయితే బీజేపీ ద్వంద నీతిని ఎండగడుతూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సమగ్ర కుల గణన జరిగేలా పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఫోరం చైర్మన్ చిరంజీవులు అభిప్రాయపడుతున్నారు.

### అన్ని రంగాల్లో అన్యాయం..

దేశ జనాభాలో 52శాతం, రాష్ట్రంలో 61శాతం బీసీలు ఉన్నప్పటికీ విద్యా, ఉద్యోగాల్లో దేశంలో 27శాతం, రాష్ట్రంలో 29 శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలవుతున్నాయి. ఎస్సీ, ఎస్టీలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉన్నప్పుడు బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు ఎందుకు కల్పించడంలేదని ప్రశ్నిస్తున్నారు. బీసీల ఉద్యోగాలను మెరిట్ పేరిట ఓసీలు తన్నుకుపోతున్నారని మండి పడుతున్నారు. ఇది బీసీలను అణచివేసే కుట్రేనంటున్నారు. ఇప్పటికైనా రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అదే విధంగా బీసీ మహిళలకు కూడా జనరల్ మహిళ మాదిరిగానే రిజర్వేషన్లు కల్పించాలంటున్నారు.

### బ్యాక్ లాగ్ ఖాళీల్లోనూ..

కేంద్రంలో 40 లక్షల ఉద్యోగులు ఉండగా 2022లో కేంద్ర మంత్రి లోక్ సభలో ప్రకటించినట్లుగా 22 శాతం మాత్రమే బీసీలున్నారు. ఇందులో 10శాతం వరకు జనరల్ కోటాలో వచ్చిన వారే ఉన్నారు. ఈ లెక్కన కేవలం 12 శాతం మందికి మాత్రమే రిజర్వేషన్ల ఫలం లభిస్తోందని చిరంజీవులు అభిప్రాయ పడుతున్నారు. దీంతో ఇంకా 15శాతం ఖాలీలు ఉన్నట్లుగా బావించాలంటున్నారు. ఈ లెక్కన మరో 4.50లక్షల మంది ఓబీసీలకు వెంటనే ఉద్యోగ కల్పన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అదే విధంగా కేంద్ర సెక్రటేరియట్ లో 90మంది ఐఏఎస్ స్థాయి కార్యదర్శులుండగా కేవలం బీసీలు ముగ్గురు మాత్రమే ఉన్నారన్నారు. ఇది తీవ్ర వివక్షతకు నిదర్శనం అంటున్నారు.

### ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ..

దేశంలో యాభై శాతానికి పైగా ఉన్న బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఇప్పటివరకు సామాజిక, న్యాయ శాఖలోనే అంతర్భాగంగా ఎస్సీ, ఎస్టీలతో పాటు ఓబీసీలకు సంబంధించి సంక్షేమం, అభివృద్ధి, స్కాలర్ షిప్ లను రూపొందించి అమలు చేస్తున్నారంటున్నారు. దీంతో బీసీల సమగ్ర అభివృద్ధి, సాధికారతకు అడుగులు పడడం లేదు. అందువల్ల బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలంటున్నారు. దీనికితోడు 1993నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణను ప్రోత్సహించడంతో ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గిపోయి బీసీల బతుకులు అగమ్యగోచరంగా మారాయని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి.చిరంజీవులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అసమానతలు పెరిగి ఒక్క శాతం ఉన్న అగ్రకులాల వద్దే 42శాతం సంపద కేంద్రీకృతమైందని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీసీల సామాజిక, రాజకీయ, ఆర్థిక హక్కులకై ఉద్యమించి రాజ్యాధికారం సాదిస్తేనే బీసీలకు సరైన న్యాయం లభిస్తుందని చిరంజీవులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైనా బీసీలంతా ఏకం కావాలని ఆయన పిలుపునిస్తున్నారు.





## కోటగుళ్లు, గణపసముద్రం అభివృద్ధికి..



### సస్కి స్కీం నిధులు

**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలోని కాకతీయ శిల్ప కల వైభవశాల గణపేశ్వరాలయం (కోట గుళ్లు), గణప సముద్రం అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. సస్కి స్కీం కింద రామప్ప దేవాలయం 25 పరిధిలో భాగంగా రూ.13 కోట్లు మంజూరైనట్లు తెలుస్తోంది. ఈ నిధులతో గణపేశ్వరాలయం వద్ద స్కల్ప్చర్ గార్డెన్ ఏర్పాటు చేయనున్నారు. ఇందులో కొత్త పరికరాలతో పిల్లల ఆటస్థలం, పార్కింగ్ ప్రాంతం, సీలింగ్ మంటపం, సిట్టింగ్ బెంచీలు, తాగునీరు, డస్ట్ బిన్ల సంకేతాలు ఆన్ లైన్ ల్యాండ్ స్లీపింగ్, ఆన్ సైట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ తదితర పనులు చేపట్టనున్నారు. అలాగే గణప సముద్రం వద్ద సుందరీ కరణ పనుల్లో భాగంగా సెక్యూరిటీ ఇంట్రెన్స్ గేట్, పార్కింగ్ ప్రాంతం, రెస్టారెంట్, వాష్ రూమ్స్, లేక్ వ్యూ పక్కనే పిల్లలు ఆటస్థలం, లేక్ వ్యూ కాటేజీలు, ఆర్ఎం వెడల్పు గల సీసీ రోడ్డు మిడిల్ అండ్ స్లీపింగ్, బాటసారి మార్గం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పనులు పూర్తయితే గణపేశ్వరాలయంతోపాటు గణపసముద్రానికి కొత్త కల సంతరించుకోనుంది. నూతన శోభలతో కలకలాడుతాయని గణపురం మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## నూరు శాతం పన్నుల సేకరణ :మేయర్ గుండు సుధారాణి

**కమిషనర్ తో కలసి సర్కిళ్ల వారీగా సమీక్ష**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పన్నుల సేకరణలో వేగంపెంచి నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని మేయర్ గుండు సుధారాణి రెవెన్యూ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె కమిషనర్ అశ్విని తానాజీ వాఖడేతో కలసి సర్కిళ్ల వారిగా ఆస్తి, నల్లా, ట్రేడ్ లైసెన్స్ పన్నుల సేకరణ, ఎల్ఆర్ఎస్ దస్త్రాల పరిష్కారం, భువన్, మ్యుటేషన్ తదితర అంశాలలపై పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్, ట్యాక్సేషన్, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.113 కోట్ల పన్ను వసూలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు కేవలం రూ.40 కోట్లు మాత్రమే వసూలు చేసారని, మిగిలిన పన్నుల సేకరణ లక్ష్యాన్ని సాధించుటకు ప్రణాళిక బద్ధంగా సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ సమీక్షలో ఆదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజిరెడ్డి, ఇంచార్జి సీపీ రవీంద్ర, ఉప కమిషనర్లు రవీందర్, కృష్ణ రెడ్డి, ప్రసన్నారాణి, ఐటీ మేనేజర్ రమేష్, సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్పాట్ వాయిస్ ఎండీ రవీందర్ కు మాతృవియోగం..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్పాట్ వాయిస్ దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ జర్నలిస్ట్ సలేంద్ర రవీందర్ తల్లి శంకరమ్మ సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పెరుమాండ్ల రామకృష్ణ, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, మాజీ అధ్యక్షులు తుమ్మ శ్రీధర్ రెడ్డి, గడ్డం కేవశమూర్తి తదితరులు రవీందర్ ను ఫోన్ లో పరామర్శించారు. కొత్తపల్లిగోరి మండలం చిన్నకోడెపాకలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

## ➲ అదనపు కలెక్టర్ మహేందర్ జి



**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సీ.హెచ్.మహేందర్ జి అధికారులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్.మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జి సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్ లతో కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ శాఖ-13, పెన్షన్లు-1, ఇందిరమ్మ ఇండ్లు-5, ఉద్యోగ ఉపాధి కొరకు-2, ఇతర శాఖలకు సంబంధించినవి-14, మొత్తం 35 దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు సమావేశ మందిరంలోనే అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ ప్రకాష్, డీసీఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డీసీఎస్ఓ షా ఫైజల్ హుస్సేనీ, డీఎండీసీఎస్ఓ రాంపతి, ఏటీడీఓ దేశిరాం, డీడబ్ల్యూఓ ఇంచార్జి శిరీష, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంగాధర్ ను కలిసిన రాజేష్ ఖన్నా



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** మాసబ్ ట్యాంక్ లో గల జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు స్వీకరించిన తెలంగాణ తల్లి రూప శిల్పి ఆచార్య తోపారం గంగాధర్ గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుతూ తెలంగాణ తల్లి రూప శిల్పి నిరుపేద గంగపుత్ర కులంలో జన్మించిన ఆచార్య టి గంగాధర్ ను వర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ గంగపుత్ర సంఘం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ఆచార్య గంగాధర్ గంగపుత్ర నిరుపేద గంగపుత్ర విద్యార్థుల విద్యా వికాసానికి కృషి చేస్తూ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

# గుండె పోటుతో ప్రముఖ వైద్యుడు మృతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గోపా హనుమకొండ జిల్లా నేత, ప్రముఖ వైద్యుడు భీమగాని లక్ష్మి నారాయణ సోమవారం ఉదయం గుండె పోటుతో మృతి చెందాడు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అయోధ్యపురం గ్రామానికి చెందిన భీమగాని లక్ష్మి నారాయణ ఎంతో మందికి వైద్య సేవలు అందించడం జరిగింది. ఆయన మరణంపై ఉమ్మడి జిల్లా వైద్యులు, ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, బంధువులు, స్నేహితులు ఆయన మృతిపై సంతాపం తెలిపారు. ఆయన వైద్య లోకానికి చేసిన సేవలను కొనియాడారు.

# బాధిత కుటుంబానికి చల్లా పరామర్శ



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని మల్లక్కపేట గ్రామంలో ఇటీవల మృతిచెందిన దొమ్మటి సువర్ణ కుటుంబ సభ్యులను పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా సువర్ణ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించి ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# సీపీని కలిసిన పరకాల నూతన ఏసీపీ



**వరంగల్ వాయిస్, క్రైం :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పరకాల నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన సి.సతీష్ బాబు సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. ప్రజలు పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గట్టుగానే నీతి నిజాయితీతో ప్రజలకు సేవలందించాలని పోలీస్ కమిషనర్ నూతన ఏసీపీకి సూచించారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించి సర్పంచ్ ఎన్నికలకు వెళ్లాలి

## ● మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు

**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ లకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు విడుదల చేసిన తర్వాతే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని నడికూడ గ్రామ మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని మాజీ సర్పంచులు తమ సమస్యలను స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులకు శాంతియుతంగా గాంధేయ మార్గంలో విన్నవించడం కోసం చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టామని, అందుకు విరుద్ధంగా ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ లను ముందస్తు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గ్రామ సర్పంచిగా ఎన్నికై గత ఐదేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, గ్రామాలలో తాగునీటి కోసం వాటర్ ట్యాంకులు, డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికలు, పాఠశాల అభివృద్ధి, అంతర్గత సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ, మహిళా సంఘాల భవనాలు తదితర పనులకు అప్పులు తెచ్చి మరీ అభివృద్ధి చేశామన్నారు. గత సంవత్సర కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అధిక వడ్డీలకు బయట అప్పులు తెచ్చామని, వడ్డీలు కట్టలేక ఇబ్బందులు గురవుతున్నామని, అప్పుల బాధ తాళలేక కొంతమంది సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారని, సర్పంచుల కుటుంబాలు ఆర్థికంగా చితికి పోయాయని తక్షణమే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బిల్లులు చెల్లించని పక్షంలో గ్రామపంచాయతీలోని కార్యకలాపాలను, రాబోయే సర్పంచ్ ఎన్నికలను అడ్డుకొని తీరుతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.



# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే మనకు ఎటువంటి వ్యాధులు దరిచేరవని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. కరీమాబాద్ లోని రజక వాడలో అంగన్వాడీ టీచర్ రాధ ఆధ్వర్యంలో జరిగిన అంగన్వాడీ సహాయక కమిటీకి కార్పొరేటర్ మరుపల్ల రవి హాజరై మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికారాన్ని భుజిస్తే గర్భిణీ, బాలింతలతో పాటు పుట్టిన బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తారని ఆయన తెలిపారు. లబ్ధిదారులకు కార్పొరేటర్ మరుపల్ల రవిల చేతుల మీదుగా గ్రుడ్లను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో అంగన్వాడీ టీచర్ రాధ, సహాయక కమిటీ సభ్యులు, హెల్పర్ యాకూబీ పాల్గొన్నారు.

# రైతులకు దోమతెరల పంపిణీ



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని అరుణ ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా ఫాక్ట్ కంపెనీ వరంగల్ జోనల్ మేనేజర్ బి.శివేంద్ర కుమార్ దోమతెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫాక్ట్ ఎరువులు 1947లో ఉద్యోగ మండల్ లో ఉత్పత్తిని ప్రారంభించారని, ప్రస్తుతం 20-20-0-13, MOP, 15-15-15, అమోనియా వంటి ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వరంగల్ జోనల్ మేనేజర్ బి.శివేంద్ర కుమార్, అసిస్టెంట్ మేనేజర్ వి.విష్ణువర్ధన్ రెడ్డి, అరుణ ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ యజమాని గందె వెంకటెశ్వర్లు, డీలర్ ఆనందం, రైతులు దగ్గు విజ్జన్ రావు, సుమారు 70 మంది వరకు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగించుకోవాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి లక్ష్మీ నగర్ లోని సంధ్య అంగన్వాడీ కేంద్రానికి, భగత్ సింగ్ నగర్ లోని కళ్యాణి అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించిన ఏఎల్ఎమ్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేత, శ్రీమంతం కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం లభిస్తుందని, అందరూ సద్వినియోగం చేసుకోని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రమాదేవి, ఆశావర్కర్ రాజేశ్వరి, ఆర్పీ కవిత, నూతనంగా ఎన్నికైన అంగన్వాడీ కమిటీ సభ్యులు, గర్భిణిలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ వైద్యానికి మహర్దశ



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** హైదారాబాద్ లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నరసింహను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి సోమవారం కలిసి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సమస్యలను వివరించారు. తమకు వెంటనే తొర్రూరు 100 పడకలు, పాలకుర్తి 50 పడకలు ఆసుపత్రి కావాలని విజ్ఞప్తి చేయగా మంత్రి వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు.

# ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం పరకాల శాసనసభ్యులు సభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో వార్డు ప్రజల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, స్థానిక కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి డాక్టర్. మడికొండ శ్రీను, బొచ్చు భాస్కర్, పరకాల మండలం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిలువేరు రాఘవ, యూత్ కాంగ్రెస్ మండల సెక్రటరీ



సిలువేరు వెంకటేష్, మరుపట్ల మహేష్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే సుస్థిర పాలన సాధ్యం

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు మాట్లాడుతూ సుస్థిరత పాలన అందించే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ అన్ని వర్గాల ప్రజల మద్దతు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, కడారి రవి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గాదె మహేందర్ రెడ్డి, మినుముల వెంకట్ రెడ్డి, కడారి నాగేష్, నీలం యువరాజ్, రంగు రాజు, మార్కెట్ డైరెక్టర్ భాష్మియా, లోనే శ్రావణ్, లింగాల జోగారెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రామ జంక్షన్ లో ..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వెంకట్రామ జంక్షన్ లో సోనియా గాంధీ చిత్రపటానికి టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ పాలాభిషేకం చేసి అనంతరం పేదలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణ దేవతగా కొనియాడారు. కొత్తకొండ శ్రీనివాస్ కొత్తకొండ రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్, జంగం ప్రభాకర్, మంద శ్రీనివాస్, ఎర్రం కమల్, పోలేపాక విశాల్ బాబు, కట్కూరి అన్వేష్, దౌడు నాగరాజ్, కొమ్ము అమర్, పోలేపాక యాకూబ్, భిక్షపతి, ఓడపల్లి రవి, శ్యామల మార్కు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు గూడ శారద, గూడ లావణ్య, పొడిశెట్టి సరళ దేవి, జహీరా, బరిగల శ్రీలత, రామగిరి శ్రీవిద్య, ఓడపల్లి రాణి, ఓరుగంటి రేణుక, కొంపెల్లి సాయిరి స్వరూప, పోకల సునీత, నీలం ఉమా దేవి, ఎరుకల కొమరమ్మ, సామల అనూష, బొమ్మగాని స్వప్న, మంద స్వర్ణ, కూరపాటి మౌనిక, పరిగెల శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కోర్టు ప్రాంగణం లోని అంబేద్కర్ హాల్ లో సోమవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం కోర్టు ముందు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించి తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ ప్రకటించిందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మేమే తెలంగాణ తెచ్చామని ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. అనేక మంది త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కన్వీనర్ కొక్కొండ రమేష్, గునిగంటి శ్రీనివాస్, ఇజ్జగిరి సురేష్, ఆనంద్ మోహన్ రాష్ట్ర లీగల్ సెల్ ప్రతినిధులు తొగరు జగన్మోహన్ రెడ్డి, లాడే రమేష్, వేముల రమేష్, రవి, జయకర్, సిద్దం యుగంధర్, పోషిని రవీందర్, నీల శ్రీధర్ రావు, ఆడెపు రాజ్ కుమార్, నల్ల మహాత్మా, దయాన్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో..



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు సోమవారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ పాడి కల్పనదేవి, మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి, కౌన్సిలర్లు మడికొండ సంపత్, నలెల్ల జ్యోతి అనిల్ కుమార్, మార్క ఉమా రఘుపతి, మీడియా ఇంచార్జ్ దార్న వేణుగోపాల్, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నల గోనాదు, ఎండీ రంజాన్ అలీ, మడికొండ శ్రీనివాస్, ఎండీ జాఫర్ రిజివి, మెరుగు శ్రీశైలం, చందుపట్ల రాఘవరెడ్డి, పబ్బా శ్రీనివాస్, దుబాసి వెంకటస్వామి, ఉడుత సంపత్, బొమ్మకంటి చంద్రమౌళి, బండారి కృష్ణ, గౌటే రమేష్, వెల్దండ సురేష్ కుమార్, బొచ్చు శ్రీధర్, సోషల్ మీడియా ఇంచార్జ్ గడ్డం శివ, బొచ్చు జెమిని, తిరుపతి రావు, పరకాల మండల మహిళ కమిటీ అధ్యక్షురాలు పసుల విజయ, దామ రజని, లక్కం వసంత, కోమల పాల్గొన్నారు.

## దామెరలో..



**వరంగల్ వాయిస్, దామెర :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా, మండల అధ్యక్షులు ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కోట్లాది ప్రజల స్వరాష్ట్ర కాల సాకారం చేసిన, సోనీయమ్మ తెలంగాణ రాష్ట్ర నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను, నెరవేర్చిన తెలంగాణ తల్లి అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతూ హామీలన్నీ నెరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పొలెపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుర్శెట్టి భిక్షపతి, యూత్ అధ్యక్షుడు నల్ల సుధాకర్ సీనియర్ నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, సదిరం పోశాలు, జక్కుల రవీందర్, పూనమల్ల రవీందర్, ఆవాల రవీందర్, పురాణమే ఈశ్వర్, జంగిలి వేణు, ప్రవీణ్, రతన్, పోలేపాక ప్రశాంత్, కిరణ్, సతీష్ లింగారెడ్డి, జుగున్, తదితరులు పాల్గొన్నారు.

## కాటారంలో..



**వరంగల్ వాయిస్, కాటారం :** తెలంగాణ ప్రధాత, ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాటారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గారెపల్లి అంబేద్కర్ కూడలిలో టపాసులు కాల్చి, కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్షాలను, మిత్రపక్షాలను ఒప్పించి తెలంగాణ అమరుల త్యాగాన్ని బలిదానాల్ని చూసి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, మహిళ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, ఓబీసీ మండల అధ్యక్షుడు కొట్టే ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, కొట్టే శ్రీహరి, మాజీ సర్పంచులు అంగజాల అశోక్ కుమార్, రఘురాం నాయక్, కడారి విక్రమ్, గద్దల రమేష్, శకుంతల, మంత్రి నరేష్, ఆత్మకూరి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా సోనియా పుట్టినరోజు వేడుకలు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** సోనియా గాంధీ జన్మదిన వేడుకలను తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. తొర్రూరు మండలం కేంద్రంలోని గాంధీ సర్కిల్ వద్ద సోమవారం జరిగిన జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంతోష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్, అన్ని గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు. 2009 డిసెంబర్ 9వ తారీఖున ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర కల సాకరం చేసిన సోనియా గాంధీకి మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన సోనియాకు తెలంగాణ ప్రజలు జీవితాంతం రుణపడి ఉంటారని, తెలంగాణ ఇచ్చిన తల్లిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్తూ నియోజకవర్గాన్ని సమ్మక సారలమ్మల ప్రజలను కంటికి రెప్పలుగా కాపాడుకుంటూ ఏ సమస్య వచ్చినా ప్రజలకు అందుబాటులో ఉంటూ ముందుకు వెళుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.

# రామగుండం-భూపాలపల్లి-మణుగూరు లైన్ కు మహర్దశ

## ➲ నూతన రైల్వే నిర్మాణానికి రూ. 4.100 కోట్లు



**వరంగల్ వాయిస్, గణపురం :** రామగుండం–భూపాలపల్లి–మణుగూరు నూతన రైల్వే నిర్మాణానికి కేంద్ర రైల్వే శాఖ రూ. 4.00 కోట్లు అంచనా వ్యయాన్ని ప్రకటించింది. పెద్దపల్లి జిల్లా రామగుండం నుంచి భూపాలపల్లి రామప్ప మేడారం మీదుగా మణుగూరు వరకు 207.80 కిలోమీటర్ల నూతన రైల్వే నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపింది. ఇప్పటికే మట్టి సేకరణ టెస్టింగులు పూర్తిచేసిన అధికారులు రూట్ మ్యాప్ సిద్ధం చేశారని పేర్కొంది. ఈ లైన్ నిర్మాణం పూర్తయితే బొగ్గు రవాణాతో పాటు మేడారం మహా జాతరకు వచ్చే భక్తులకు రైలు కనెక్టివిటీ పెరుగనుంది. యునెస్కో గుర్తింపు పొందిన రామప్పకు సైతం వచ్చే పర్యాటకులకు రైలు సౌకర్యం ఏర్పడుతుందని వివరించింది. పర్యవేక్షణకు బ్యాడ్ గేజ్ లైన్ పర్యవేక్షణకు కేంద్ర రైల్వే శాఖ జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలకు గత నెలలో ముగ్గురు అధికృతాధికారులను నియమించింది. ఇందులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్, కాటారం మండలాల్లో జరిగే పనుల బాధ్యతలను కాటారం సబ్ కలెక్టర్ కు భూపాలపల్లి, గణపురం మండలంలో జరిగే పనుల పరిరక్షణకు భూపాలపల్లి ఆర్డీఓ మంగీలాల్ కు అప్పగించింది. పెద్దపల్లి జిల్లా ముత్తారం, మంథని, రామగిరి కమాపక పూర్, పెద్దపల్లి మండల బాధ్యతలను పెద్దపల్లి అదనపు కలెక్టర్ కు అప్పగించింది. అయితే ఈ లైన్ లో భాగంగా భూపాలపల్లి, గణపురం, వెంకటాపురం మండల గ్రామాల నుంచి మేడారం మీదుగా మణుగూరు, రామగుండం రైల్వే నిర్మాణం పనులు త్వరగా వేగంగా జరగనున్నాయి.

# గ్రీవెన్స్ ఫిర్యాదులపై సత్వర స్పందన



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం ఇంచార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీర బ్రహ్మాచారి, జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమాల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిశీలించాలని, మండల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలలో వారికి కేటాయించిన పనులు షెడ్యూల్ ప్రకారం ధాన్యం కొనుగోలు, వసతి గృహాలు తనిఖీ, తదితర అభివృద్ధి పనులపై నిత్యం తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని ఆయన సూచించారు. అన్ని విభాగాలకు కలిపి మొత్తం దరఖాస్తులు (136 ) వచ్చాయని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి ఎం.నరసింహస్వామి, జడ్పీ సీఈఓ పురుషోత్తం, డీఆర్డీఓ మధుసూదన్ రాజు, డీపీఓ హరిప్రసాద్, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లా నాయక్, డీఏఓ విజయనిర్మల, డీవీహెచ్ఓ డాక్టర్ బి.కిరణ్ కుమార్, మెప్మా పీడీ బి.విజయ, సీపీఓ సుబ్బారావు, డీహెచ్ఓ జినుగు మరియన్న, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పొలాల్లోకి డ్రైనేజీ నీరు

## నిందితులపై చర్యలు తీసుకోవాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణ శివారులోని పరకాల ప్రధాన రహదారి పక్కన ఉన్న లలిత కన్వెన్షన్ లో వాడిన మురికి నీరు పొలాల్లోకి కలుస్తున్నాయి. దీంతో ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందని, దీనికి కారకులైన వారి మీద చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, కమిటీ సభ్యులు శివరాత్రి కరుణాకర్ హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. పరకాల పట్టణ ప్రజలు తాగునీరు వాడే నీరు, ఫంక్షన్ హాల్ లో వాడిన మురుగు నీరు, పొలాల్లో వాగులో, కలవడం వల్ల, ప్రజలు, పంటలు పశువులు అనారోగ్యాలకు గురవుతున్నారు. ప్రధాన రహదారిపై ఇంత వ్యవహారం నడుస్తున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదని మండిపడ్డారు. అధికారుల అండతోనే ఈ వ్యవహారం చేస్తున్నారని తెలిపారు. గతంలో జిల్లా వైద్య అధికారిగా ఉన్న వారి సొంత ఫంక్షన్ హాల్ లోనే, ప్రజలకు హానికరం చేసే విధంగా చేయడమేంటని ప్రశ్నించారు. ఈ విధంగా జరిగితే ప్రజల ప్రాణాలకు గురించి ఆలోచించే వారు ఎవరన్నారు. తక్షణమే అధికారులు స్పందించి లలిత ఫంక్షన్ హాల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

# గొర్రెలు దొంగిలించేందుకు దుండగుల యత్నం

## అడ్డుపడిన వ్యక్తిని గాయపరిచని వైనం

**వరంగల్ వాయిస్, దామెర :** మండల పరిధిలో గల కోగిల్వాయి గ్రామస్తుడు జంగిలి రవి నిన్న అర్ధరాత్రి 3.00 గంటల సమయంలో అతని ఇంటి ప్రక్కనే ఉన్న తన తమ్ముడి గొర్రెల మందలో గోర్లు అరుస్తున్న శబ్దం వినపడగా వెంటనే దగ్గరికి వెళ్లి చూడగా ఒక గుర్తు తెలియని వ్యక్తి గొర్రెను కారులో వేసుకుంటుండగా వెంటనే అతని పట్టుకోన్నారు. ఈ క్రమంలో అతడు రాయితో సదరు జంగిలి రవి తల మీద కొట్టగా, జంగిలి రవి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చారు. గుర్తుతెలియని వ్యక్తి, అతడితో పాటు వచ్చిన మరికొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వారు తెచ్చిన నెంబర్ ప్లేట్ లేని నీలం రంగు బెలీనో కారును అక్కడే వదిలి పారిపోయారు. జంగిలి రవి ఫిర్యాదు మేరకు దామెర ఎస్ఐ కొంకా అశోక్ కేసు నమోదు చేసి, తన పోలీస్ సిబ్బందిని మూడు పార్టీలుగా చేసి నేరస్తుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.

# మాదాల నారాయణస్వామి జీవితం ఆదర్శనీయం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పార్లమెంట్ సభ్యుడిగా, సీపీఐఎంఎల్ కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేసిన మాదాల నారాయణస్వామి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మాదాల నారాయణస్వామి 11వ వర్ధంతి సందర్భంగా నేడు జిల్లా కేంద్రంలోని మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒంగోలు పార్లమెంటు సభ్యుడిగా రైతాంగం ప్రజల సమస్యలపై సభలో గొంతెత్తిన మాదాల నారాయణస్వామి దేశవ్యాప్తంగా జరిగిన అనేక ప్రజా పోరాటాలలో క్రియాశీలకంగా పాల్గొన్నారని తెలిపారు. పాలకవర్గ పార్టీల విధానాల మూలంగా దేశంలో పెరిగిపోతున్న పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, వలసలు, కుల వివక్షత, మత విద్వేషాలను తీవ్రంగా నిరసించిన మాదాల అనేక నిర్బంధాలను సైతం ఎదుర్కొన్నాడన్నారు. రైతాంగ సమస్యలపై ముఖ్యంగా పొగాకు రైతులు, కూలి రెట్ల పెంపు కై, కార్మికుల హక్కుల కోసం, మత్స్యకారుల సమస్యలపై ఇంకా ఎన్నో సమస్యల పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. కేంద్రంలోని మోడీ సర్కారు అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలపై సమస్యల ఉద్యమాలను మాదాల స్ఫూర్తితో నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ముంజంపల్లి వీరన్న, మహబూబాబాద్ డివిజన్ సహాయ కార్యదర్శి బిల్లా కంటి సూర్యం, కేసముద్రం సంయుక్త మండలాల కార్యదర్శి పైండ్ల యాకయ్యతో పాటు మంగ్యా, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**వరంగల్ వాయిస్, ములుగు :** ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో జిల్లా ప్రజలందరూ పాల్గొని సరియైన సమాచారం అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రజా పాలన ఆరు గ్యారెంటీలలో భాగంగా 4వ గ్యారెంటీ అయిన ఇందిరమ్మ ఇల్లు పథకానికి ఎవరైతే దరఖాస్తు చేసుకున్నారో వారి వివరాలను సేకరణను మొబైల్ యాప్ లో నమోదుకు సర్వే చేయబడుతుందనీ, జియో టాకింగ్ ఫొటో తీసుకోబడుతుందన్నారు. గతంలో ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్ల వద్దకు వచ్చే సిబ్బందికి ఇంటి స్థల ధ్రువీకరణ పత్రాలను, లబ్ధిదారుల ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ వివరాలు, ఖచ్చితమైన సమాచారం అందించాల్సిందిగా కలెక్టర్ ఆ ప్రకటన లో కోరారు. సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎంపీడీఓలను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# మంత్రి సీతక్కను కలిసిన అశ్విన్ రాథోడ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈనెల 3న ప్రకటించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అశ్విన్ రాథోడ్ ఘన విజయం సాధించడంతో సోమవారం మంత్రి సీతక్క ను అశ్విన్ రాథోడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క అశ్విన్ రాథోడ్ కు శుభాకాంక్షలు తెలిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా అశ్విన్ రాథోడ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన హామీలను ప్రజలలో తీసుకువెళ్తానని, పార్టీ కోసం నిరంతరం కష్ట పడతానని హామీ ఇచ్చారు. తన గెలుపుకు సహకరించిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ బలరాంనాయక్, యువతకు ధన్యవాదాలు తెలిపారు.

# జీవో 46 బాధితుల పక్షాన సుప్రీం కోర్టు

## రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు

## బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, ఢిల్లీ :** రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు ఇస్తూ జీవో 46 బాధితుల పక్షాన సుప్రీం కోర్టు నిలవడం శుభపరిణామమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తల్లి ఎన్నడూ తన పిల్లలను ఏడ్పించదు. కాబట్టి, తల్లి పాత్రలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం మానవీయతతో ఆలోచించి తమ వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే నెల 27 జరిగే విచారణలో కాంగ్రెస్ ప్రభుత్వం జీవో.46 బాధితుల పక్షాన నిలిచి వాళ్ల రుణం తీర్చుకోవాలన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అన్ని రకాలుగా అడుగడుగునా అండగా ఉంటున్నారని తెలిపారు. జీవో 46 వల్ల నష్టపోయిన విద్యార్థి నిరుద్యోగులు న్యాయం జరిగే వరకూ బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

సోమవారం, డిసెంబర్ 09, 2024

# మిల్లర్ల దోపిడీని అరికట్టాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంసీపీఐ(యూ) బృందం సోమవారం సందర్శించారు. రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నివారించి మిల్లర్ల దోపిడిని అరికట్టి సకాలంలో రైతులకు బోనసుతో కలిపి డబ్బులను అకౌంట్లలో జమ చేయాలని, ఎంసీపీఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు మాస్ సావిత్రి, గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎంసీపీఐ(యు) ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం పరకాల వ్యవసాయ మార్కెట్ కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు కేంద్రంలో రైతుల ఇబ్బందులు కొనుగోలు పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాస్ సావిత్రి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి అనేక ఒడుదొడుకులను తట్టుకొని వరి ధాన్యాన్ని పండిస్తే మార్కెట్ సౌకర్యం సరిగా లేక నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అయినా సరైన మద్దతు ధర బోనస్ లభిస్తుందని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. కానీ కొనుగోలు కేంద్రాల్లో సరైన కనీస ఏర్పాటు లేకపోవడం వల్ల మిల్లర్ల చేతిలో బందీలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుంటి సాకులతో బస్తాకు రెండు కేజీల నుంచి 5 కేజీల వరకు కోత విధిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తూ దోచుకుంటున్నారని అదేమని రైతులు ప్రశ్నిస్తే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యంలో మాకు బియ్యం రావడంలేదని చెబుతున్నారని, ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు, పరదాలు, తేమ యంత్రాలు అందుబాటులో లేవన్నారు. రోజుల తరబడి కొనుగోలు సెంటర్లలో, రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టి కుప్పచేసి కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కొరబడిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు పోసిన ధాన్యంలో 10శాతం కూడా కాంటాలు కాని వైనం నెలకొన్నదని జిల్లాలోని అన్ని పీఏసీఎస్, ఐకేపీ కొనుగోలు సెంటర్లలో ఇదే తంతు కొనసాగుతోందన్నారు. ధాన్యం కాంటాలు అయినా లారీల కోసం రైతులు వేచి చూడాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. వాతావరణ మార్పు, వర్ష సూచనతో రైతుల్లో పెరుగుతున్న ఆందోళన చెందుతున్నారని, త్వరిత గతిన ధాన్యం కాంటాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు బాపూరావు, రవీందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, దామెర :** పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దామెర మండల పరిధిలో పనిచేసే పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లి విజయవంతం చేశామని తెలిపారు. అయితే ఇటీవల ఇంటింటి కుగ గణన సర్వే కూడా విజయవంతం చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంలో ప్రభుత్వం నిర్దేశించుకున్న ప్రకారం ప్రతి పేదవాడికి సొంత ఇంటి సహకారం చేయడానికి తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ ఆప్ సర్వే చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. అయితే గత ఐదేళ్లుగా పరిష్కారం కానీ సమస్యలను తమరి ద్వారా జిల్లా కలెక్టర్ కు ప్రభుత్వానికి చేరవేయాలని ఎంపీడీఓ, ఎంపీఓలకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శులు నరేష్, శ్రీను, వేణు, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

# జాగ్రత్తలతో రైతులకు అధిక దిగుబడి



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని కొగిల్వాయి గ్రామంలో వరి నారుమడులను సోమవారం వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు విత్తనాల ఎంపిక, నారుమడి యాజమాన్యంపై రైతులకు వివరించారు. రైతులు సాధారణంగా ఎంతవరకు ఏరకం విత్తనాలు వేస్తే అధిక దిగుబడి వస్తుందో దానిపైనే దృష్టి పెడుతారన్నారు. అయితే అధిక దిగుబడి సాధించడంలో ఆరోగ్యవంతమైన నారుమడి కీలకమని తెలిపారు. పిల్ల దశలో ఆరోగ్యంగా లేని నారు వేయడం ద్వారా పంటను తెగుళ్లు, పురుగుల వ్యాప్తి కూడా అధికంగా ఉంటుందని, దీంతో రైతు అధికంగా నష్ట పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. వరిలో నారుమడి తయారీ సమయంలో ఎరువుల ఎంపిక, సేంద్రీయ ఎరువులు, నారుమడి చేసేముందు పొలంలో ఎకరానికి 2 నుంచి 5 టన్నుల వరకు పశువుల ఎరువులను వేసుకోవాలి సూచించారు. రైతులు నారు దశ నుంచి జాగ్రతలు తీసుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు.

# 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా కాళేశ్వరం వంశీనాథ్



**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాజీపేట 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా కాళేశ్వరం వంశీనాథ్ ఎన్నికలలో ఘన విజయం సాధించాడు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ ఫెడరేషన్ చైర్మన్, జంగా రాఘవ రెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వంశీనాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల దేశ, రాష్ట్ర ప్రజలకు పార్టీలో జెండా పట్టిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందన్నారు. గత నెల రోజులుగా కొనసాగిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇంతకు ముందు డివిజన్ యూత్ సోషల్ మీడియా ఇంచార్జిగా కూడా పనిచేసిన అనుభవం కూడా నా ఎన్నికకు తోడ్పడిందని తెలిపారు. ఈ ఎన్నికల్లో నన్ను ప్రోత్సహించిన జంగా రాఘవరెడ్డి, 47 డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందేల విజయ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇమ్మడి బాబు, అనుబంధ సంఘాల సోషల్ మీడియా వారియర్స్ కు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మహిళా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పొదుపు సంఘాల జనరల్ బాడీ మీటింగ్

## ముఖ్య అతిథిగా హాజరైన మరుపల్ల రవి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** డివిజన్లలోని పొదుపు గ్రూపు సభ్యులకు బ్యాంకు నుంచి వచ్చే అభయ హస్తం కింద కట్టిన డబ్బులు ఇప్పించడానికి అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి తెలిపారు. డివిజన్ లోని ఉర్సు ప్రతాప్ నగర్, కురుమవాడలో జరిగిన వెన్నెల గాయత్రి మహిళా సమైక్య సంఘాల జనరల్ బాడీ సమావేశం అధ్యక్షురాళ్లు ఆకు తోట రజిత, గుడిమల్ల సుజాతల అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి విచ్చేసి మాట్లాడారు. బ్యాంకుల ద్వారా రుణం పొందిన సభ్యులందరూ చిన్నచిన్న వ్యాపారాలు చేసుకొని తమ జీవనాన్ని కొనసాగించాలన్నారు. బ్యాంకు అధికారులు ఎటువంటి షరతులు లేకుండా వ్యక్తిగతంగా రుణాలు ఇస్తున్నందున రుణం పొందిన వ్యక్తి ప్రతినెల క్రమం తప్పకుండా చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో కోశాధికారి కోరే కవిత, కుసుమ రజితలు, ఆదాయ వ్యయాలను చదివి వినిపించగా సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో వెన్నెల సమైక్య ఆర్పీ సొంబే రజిత, అధ్యక్షురాలు ఆకుతోట రజిత, ఉపాధ్యక్షురాలు ఆసం విజయ, కార్యదర్శి ఆకుల రాధిక, సహాయ కార్యదర్శి బిట్ల విజయ, కోశాధికారి కోరే కవిత, గాయత్రి మహిళా సమాఖ్య సమావేశంలో మాజీ కార్పొరేటర్ మరుపల్ల భాగ్యలక్ష్మి, ఆర్పీ దొనికల వినోద, అధ్యక్షురాలు గుడిమల్ల సుజాత, ఉపాధ్యక్షురాలు టింగిల్ కార్ మంజుల, కార్యదర్శి కొలిపాక కవిత, కోశాధికారి కుసుమ రజితలు పాల్గొన్నారు.

# ఇల్లందుల భిక్షపతికి ఘన నివాళి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని 23వ డివిజన్ లో పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకుడు, బీఆర్ఎస్ పార్టీ నేత ఇల్లందుల భిక్షపతి మరణించగా వారి పార్థివ దేహంపై సోమవారం కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి మాజీ సభ్యులు తాటికొండ ఓంకార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట జనప్రియ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు కటకం విజయ్ కుమార్, చేనేత సహకార సంఘం( పెద్ద సంఘం) మాజీ కోశాధికారి కూచన ఓదెలు తదితరులు ఉన్నారు.

# పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రులు బాధ్యత ముఖ్యం

## ● ప్రిన్సిపాల్ కె సంపత్ కుమార్




**వరంగల్ వాయిస్, పరకాల :** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అధ్యాపకులతో పాటు, తల్లిదండ్రుల బాధ్యత కూడా చాలా ముఖ్యమని పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె సంపత్ కుమార్ అన్నారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల పరకాలలో విద్యార్థుల–తల్లిదండ్రుల, అధ్యాపకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు కళాశాలకు వచ్చే విధంగా చూడవలసిన బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులపై ఉందన్నారు. తమ పిల్లల నడవడికను ఎప్పటికప్పుడు గమనిస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అధ్యాపకులు చెప్పే ప్రతి విషయాన్ని తరగతి గదికి విద్యార్థులు పరిమితం చేస్తున్నారని, ఇంటి వద్ద సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించి, చదువు పట్ల దృష్టి పెట్టేలా చూడాలన్నారు. అదే విధంగా వారికి తగిన పౌష్టికాహారాన్ని అందిస్తేనే ఆరోగ్యంగా ఉంటూ చదువు పైన దృష్టి కేంద్రీకరిస్తారని సూచించారు. కళాశాలలో ఉన్నంత వరకు విద్యార్థుల పట్ల అధ్యాపకులు బాధ్యత తీసుకుంటారని, ఇంటికి వెళ్లాక తల్లిదండ్రులు బాధ్యతగా చూసుకోవాలన్నారు. ఇంటర్ విద్య ఆధ్వర్యంలో ఉత్తమ ఫలితాలు సాధించటానికి ప్రవేశపెట్టిన 90 రోజుల కార్యాచరణ ప్రణాళికలో విద్యార్థులు భాగస్వామ్యులై అత్యుత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ పాత్ర చేయడం ఎంతో అదృష్టం



బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ' నితీశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి భారీ బడ్జెట్‌తో అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటిస్తుండగా.. సీతగా సాయిపల్లవి కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్ అప‌డేట్‌ను రణ్‌బీర్ పంచుకున్నారు. ''రామాయణ ప్రాజెక్ట్‌లో వర్క్ చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఇది ఎంతో గొప్ప కథ. చిన్నప్పటినుంచి వింటూ పెరిగాం. ఎంతోమంది ప్రతిభావంతులైన కళాకారులు ఇందులో వర్క్ చేస్తున్నారు. నితీశ్ తివారి అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా ఈ చిత్రం విడుదల కానుంది. పార్ట్1లో నా భాగం షూటింగ్ పూర్తి చేశాను. త్వరలోనే పార్ట్2 చిత్రీకరణ కూడా మొదలవుతుంది. ఇలాంటి పాత్రలో నటించడం నాకు కల. ఈ చిత్రంతో ఆ కల నిజమైంది. మన భారతీయ సంస్కృతి, గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప సినిమా 'రామాయణ'' అని అన్నారు. ఇటీవలే ఈ సినిమా గురించి నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. విడుదల తేదీలను తెలుపుతూ పోస్టర్ విడుదల చేసింది. 2026 దీపావళికి మొదటి పార్ట్, 2027లో రెండో పార్ట్ విడుదల కానుంది. ఈ చిత్రం గురించి చాలా కాలంగా వార్తలు వస్తూనే ఉన్నాయి. ఫొటోలు షేర్ అవుతూనే ఉన్నాయి. సైలెంట్‌గా చిత్రీకరణను పూర్తి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో తన పాత్ర కోసం రణ్‌బీర్ శిక్షణ తీసుకున్నారు.






# అలాంటి ప్రేమ మరొకటి లేదు

## వైరల్‌గా సమంత పోస్ట్

స్టార్ నటి సమంత తాజాగా తన పెంపుడు శునకం సాషాతో ఉన్న ఫొటోను ఇన్‌స్టా స్టోరీస్‌లో పంచుకుంది. ఈ ఫొటోకు 'సాషా ప్రేమ లాంటి ప్రేమ మరొకటి లేదు' అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. స్టార్ నటి సమంతతో విడాకుల అనంతరం అక్కినేని నాగచైతన్య కొత్త బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. మరోనటి శోభిత ధూళిపాళ్లతో ఏడడుగులు వేశారు. వీరి వివాహం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అయితే, వీరి వివాహం వేళ సమంత పెడుతున్న పోస్ట్‌లు ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారాయి. నాలుగు రోజుల క్రితం అమ్మాయి, అబ్బాయి కుస్తీ పోటీలకు సంబంధించిన వీడియో షేర్ చేసిన సమంత.. తాజాగా తన పెంపుడు శునకం సాషాతో ఉన్న ఫొటోను ఇన్‌స్టా స్టోరీస్‌లో పంచుకుంది. ఈ ఫొటోకు 'సాషా ప్రేమ లాంటి ప్రేమ మరొకటి లేదు' అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. కాగా, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడిరది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చింది. ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారుతుండగా ఇంతలో తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించారు. మరోవైపు మాజీ భర్త మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో తీవ్ర మనోవేదనలో ఉన్న సామ్‌కు నెటిజన్లు మద్దతుగా నిలుస్తున్నారు.



# పుష్ప–3లో విజయ్ దేవరకొండ హీరో..?

సోషల్ మీడియా వచ్చాక జనాల్లో క్రియేటివిటీ పెరిగిపోయింది. వార్తలు వండటంలో ఒక్కొక్కరూ ఆరితేరిపోతున్నారనే చెప్పాలి. వాటిల్లో ఎక్కువ శాతం గాలివార్తలే ఉండటం చేత, నిజాలు చెప్పినా నమ్మే పరిస్థితి ప్రస్తుతం సమాజంలో లేదు. రీసెంట్‌గా ఓ ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నది. వివరాల్లోకెళ్తే.. 'పుష్ప 2' హిట్ అవ్వడంతో 'పుష్ప 3' ప్రస్తుతం చర్చనీయాంశమైంది. 'పుష్ప 2' ఎండిరగ్‌లో 'పుష్ప 3–ర్యాంపేజ్' అంటూ మూడో పార్ట్‌ని దర్శకుడు సుకుమార్ ప్రకటించేశారు. దాంతో ఇప్పుడు 'పుష్ప 3' గురించి ఆసక్తికరమైన ఓ వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో హల్‌చల్ చేస్తున్నది. 'పుష్ప 3' విజయ్ దేవరకొండ కథానాయకుడిగా ఉంటుందనేది ఈ వార్త సారాంశం. బాంబ్ బ్లాస్టింగ్‌లో శ్రీవల్లి మినహా పుష్పరాజ్ అండ్ ఫ్యామిలీ చనిపోతారట. శ్రీవల్లికి విజయ్ దేవరకొండ పుడతాడట. మూడో పార్టంతా దేవరకొండ చుట్టూనే తిరుగుతుందట. ఇందులో నిజం ఎంతుందో తెలీదుకానీ.. వార్త మాత్రం బలంగానే వినిపిస్తున్నది. వినడానికి కూడా గమ్మత్తుగా ఉంది. మరి ఇందులో నిజం ఆ సుకుమార్‌కే తెలియాలి.

## ది గర్ల్‌ఫ్రెండ్ కు వాయిస్ ఓవర్..



యానిమల్, పుష్ప 2 ది రూల్ సినిమాలతో వరుస బ్లాక్ బస్టర్‌లు అందుకుంది నేషనల్? క్రష్? రష్మిక మందన్నా. అయితే ఈ సినిమాలు ఇచ్చిన జోష్‌తో ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ ప్రాజెక్ట్ చేస్తుంది ఈ భామ. రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. నయనం నయనం కలిసే తరుణం.. ఎదనం పరుగై పెరిగే వేగం. నా కదిలే మనసుని అడిగా సాయం. ఇక మీదట నువ్వే దానికి గమ్యం అంటూ విజయ్ దేవరకొండ వాయిస్ ఓవర్‌తో టీజర్ ప్రారంభమవుతుంది. స్టోరీ ఏం రివీల్ చేయకుండా టీజర్‌ను కట్ చేశారు మేకర్స్.



# నా ఫిట్‌నెస్‌కు కారణం అదే...!

'గడిచిన జీవితం అంతా చదువు, ఆటలతోనే సరిపోయింది. నిజానికి నా లైఫ్‌లో సరదాలు తక్కువే. చిన్నప్పట్నుంచీ క్రమశిక్షణతోనే పెరిగాను. నాన్న సోల్జర్ కావడంతో ఇల్లాంతా ఆర్మీ వాతావరణమే ఉండేది.' అంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విషయాల గురించి ఆమె మాట్లాడిరది. 'నాన్నకు ఆరోగ్యంపై శ్రద్ధ ఎక్కువ. అందుకే చిన్నప్పట్నుంచీ నన్ను స్పోర్ట్స్ వైపు నడిపించారు. నేను స్విమ్మింగ్, బ్యాట్మింటన్‌లో స్టేట్ లెవల్ ప్లేయర్‌ని. నా ఫిజిక్ ఫిట్‌గా ఉండటానికి కారణం అదే. నాన్న ద్వారా అబ్బిన ప్రపంచజ్ఞానం నన్ను మిస్ ఇండియాగా నిలబెట్టింది. హీరోయిన్ అవుతానని మాత్రం అస్సలు అనుకోలేదు. ఓ విధంగా ఇదంతా మా నాన్న ఆశీర్వాదం' అంటూ ఆనందం వెలిబుచ్చింది మీనాక్షి చౌదరి. వెంకటేశ్‌కి జోడీగా ఆమె నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం సంక్రాంతి కానుకగా విడుదల కానున్న విషయం తెలిసిందే.

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

సోమవారం, డిసెంబర్ 09, 2024




# అవినీతిని అంతం చేస్తాం..

◆ ఎన్సీసీ క్యాడేట్ల ప్రతిజ్ఞ

◆ పాఠశాలల్లో అవినీతి నిరోధక దినోత్సవ వేడుకలు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** రోజు రోజుకూ పెరిగిపోతున్న అవినీతిని అంతం చేస్తామంటూ స్థానిక లాల్ బహదూర్ కళాశాలకు చెందిన ఎన్సీసీ క్యాడేట్ల ప్రతిజ్ఞ చేశారు. అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం పదో తెలంగాణ బెటాలియన్ వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎల్బీ కళాశాల ఎన్సీసీ క్యాడేట్లచేత ప్రతిజ్ఞ చేయించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు తెలిపారు. కళాశాల మోటివేషన్ హాల్ నుంచి వేయి స్తంభాల గుడి, పోలీస్ హెడ్ క్వాటర్, అంబేద్కర్ విగ్రహం వరకు అవినీతికి వ్యతిరేకంగా ప్ల కార్డులు పట్టుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. అవినీతి నిర్మూలన జరగకపోతే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. నేడు అన్ని విభాగాల్లో పేరుకుపోయిన అవినీతిని అంతం చేయడంతో ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం ఎన్సీసీ క్యాడేట్లు కృషి చేయడం అభినందనీయమని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్సీసీ ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ ఎం.సదానందం, సీనియర్ కాడేట్స్ బి.సాయి గణేష్, ఎం.భాస్కర్, సోహెల్, నీరజ్, తులసీరామ్, రుత్విక్, వర్ధన్, వినయ్, సాహిత్, సాహిత్య, తదితరులు పాల్గొన్నారు.

### మాసూం అలీ పాఠశాలలో..

అవినీతి నిరోధక దినోత్సవం సందర్భంగా వరంగల్ నగరంలోని మాసూం అలీ పాఠశాలలో ప్ల కార్డుల ప్రదర్శన నిర్వహించారు. అవినీతికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్ర లేఖనం పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు డాక్టర్ బీవీఎన్ స్వామి మాట్లాడుతూ విద్యార్థులకు బాల్య దశ నుంచే సమాజంలోని అవినీతికి వ్యతిరేకంగా అవగాహన కల్పించాలన్నారు. ఉపాధ్యాయులు కమలాకర్ మాట్లాడుతూ అవినీతిపై పోరాటం చేయాలంటే ముఖ్యంగా నాలుగు లక్షణాలు ఉండలన్నారు. అవి అవగాహన, ధైర్యం, ఆత్మ విశ్వాసం, తెగువ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఠంయ్యాల శ్రీధరాచార్యులు విద్యార్థులచే చేయించిన నినాదాలు అందరినీ ఆకట్టుకున్నాయి. 'లంచం ఇవ్వడం, తీసుకోవడం రెండు నేరమే, క్యాన్సర్ కంటె భయంకరమైన జబ్బు అవినీతి' అంటూ నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమంలో కనకయ్య, భిక్షపతి, అల్లోజు కిషన్, దేవేందర్, ట్రయినీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విగ్రహ పునః ప్రతిష్ఠాపనకు రండి

### మంత్రి సురేఖను ఆహ్వానించిన దేవాదాయ శాఖ

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఈ నెల 11న ఉదయం 8.33 గంటలకు సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలంటూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను దేవాదాయ శాఖ ఆహ్వానించింది. ఈ మేరకు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, అసిస్టెంట్ కమిషనర్ సంధ్యారాణి సోమవారం మంత్రి సురేఖను అసెంబ్లీలోని మంత్రి ఛాంబర్ లో కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. నిర్ణీత సమయంలోనే ముత్యాలమ్మ దేవాలయ నవీకరణతో పాటు గర్భాలయంలో విగ్రహ పునఃప్రతిష్టకు చర్యలు చేపట్టినందుకు మంత్రి సురేఖ అధికారులను అభినందించారు. ముత్యాలమ్మ పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని పండుగలా జరపాలని ఆదేశించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఆశయాల మేరకు భక్తుల విశ్వాసాలు, మనోభావాలకు అనుగుణంగా దేవాలయాన్ని తీర్చిదిద్దాలని మంత్రి సురేఖ అధికారులకు సూచించారు.

# డ్రైనేజీ, రోడ్డు పనులు పూర్తి చేయండి

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ నగరం 26వ డివిజన్ పరిధిలోని నిర్మల మాల్ వెనుక గల్లీలో అర్ధాంతంగా నిలిచిపోయిన డ్రైనేజీ, రోడ్డు నిర్మాణ పనులను సత్వరం పూర్తి చేయాలని డివిజన్ ప్రజలు వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ ను కోరారు. స్థానికులు వి.సూర్యనారాయణ, జి.యాకయ్య, ఎండి.యాకూబ్, జి.సుధాకర్, ఎం.శ్రీనివాస్ తదితరులు సోమవారం బల్దియ గ్రీవెన్స్ లో కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ రెవెన్యూ డివిజన్ 9 బ్లాక్ నెంబర్ 2 లోని ఇంటి నెంబర్ 45 నుంచి 65, ఇంటి నెంబర్ 117 నుంచి 147 వరకు ఉన్న ఈ గల్లీలో గత అక్టోబర్ లో ప్రారంభించిన బాక్స్ డ్రైన్, రోడ్ నిర్మాణం పనులను ఎన్నికల కోడ్ పేరుతో అర్ధాంతరంగా నిలిపివేశారని పేర్కొన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినా ఇంతవరకు డ్రైనేజీ, రోడ్డు నిర్మాణం చేపటకపోవడంతో గల్లి మొత్తం బురద మయంగా మారుతోందని, నడవలేని పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. సత్వరం ఈ పనులను పూర్తి చేయాలని గ్రేటర్ బల్దియా కమిషనర్ ను వారు కోరారు.

# ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు





**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ జన్మదినం వేడుకలను సోమవారం హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడంతోపాటు సోనియా ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, విజయ రజాలి, జిల్లా లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్, పీసీసీ సభ్యులు ఈవీ శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నాయిని లక్ష్మా రెడ్డి, గుంటి స్వప్న, మేరీ, నసీమ్ జాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

### నవీన్ రాజు ఆధ్వర్యంలో..

ఏఐసీసీ అగ్ర నేత సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పోచమ్మ మైదాన్ జంక్షన్ లో ఆమె భారీ కటౌట్ కు పాలాభిషేకం చేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణ దేవత అన్నారు.

# సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

### సమాచార హక్కు చట్టం సాధన కమిటీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా ముచ్చర్ల మల్లేష్ ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్చకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, రాసునూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# చిప్ప వెంకటేశ్వర్లకు బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డ్



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ జిల్లా కొత్తవాడ ప్రాంతానికి చెందిన చిప్ప వెంకటేశ్వర్లకు బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డ్ లభించింది. సోమవారం ఢిల్లీలో జరిగిన 40 వ దళిత సాహిత్య అకాడమీ వార్షికోత్సవంలో దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు ఎన్.సుమనాక్షర్, దక్షిణ రాష్ట్రాల ఇంచార్జి జితేందర్ మను చేతుల మీదుగా వెంకటేశ్వర్లు ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లానుంచి తనకు మాత్రమే అవార్డు రావడం గర్వంగా ఉందన్నారు. నేను చేస్తున్న అనేక పోరాటాలకు గుర్తింపుగా ఈ అవార్డ్ లభించిందన్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు సుమనాక్షర్, దక్షిణ రాష్ట్రాల ఇంచార్జి మనుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును ఆభరణంగా కాకుండా భద్రతగా స్వీకరించి దళిత బహుజనుల పక్షాన పోరాటం చేస్తూ వారికి అండగా ఉంటానని వెంకటేశ్వర్లు ప్రకటించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com